# వాస్తవం

ఆదివారం
22.02.2026

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## 6 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ పూర్తి

గుజరాత్‌లో 68 లక్షల ఓటర్ల తొలగింపు



9లో..

# రైతు భరోసా ఏదీ?

## యాసంగి సీజన్ ముగుస్తున్నా ఊసెత్తని పాలకులు



**హైదరాబాద్: ఫిబ్రవరి 21 :** యాసంగి సీజన్ ముగిసినా ఇప్పటి వరకు రైతు భరోసాపై ప్రభుత్వం భరోసా ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట పెట్టుబడి సాయం విడుదల చేస్తే యాసంగిలో సాగు కోసం కొంత ఉపశమనంగా ఉంటుందనుకున్న రైతులకు నిరాశే మిగిలింది. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి తమ అనుకూల మీడియా.. ఛానళ్ల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు త్వరలో రైతుభరోసా అందిస్తాం.. అందుకోసం నిధులు సమీకరణ చేశారంటూ రైతులను నమ్మించే ప్రయత్నం చేస్తున్నదనే ఆరోపణలు బలంగా విన్పిస్తున్నాయి. యాసంగి సీజన్‌కు సంబంధించి ఈనెల 17న రైతు భరోసా ప్రభుత్వం విడుదల చేస్తుందని ప్రభుత్వానికి కొన్ని మీడియాల ద్వారా ప్రచారం చేశారు. మున్సిపల్ ఎన్నికలు అయిపోయాయి. కానీ 21వ తేదీ దాటినా ఊసెత్తకపోవడంతో రైతులు ఆయోమయంలో పడ్డారు. వానాకాలం రైతులకు కలిసిరాక పోగా కన్నీళ్లు మిగిల్చింది. దీంతో యాసంగిలోనైనా పంటలు సాగు చేసి అప్పుల ఊబి నుంచి బయట పడదామన్నా రైతన్నకు ప్రభుత్వం చేయూత దక్కకపోగా ఇబ్బందులు పడుతున్నారు. యాసంగి సీజన్ ముగిసి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు రైతు భరోసా పడలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుభరోసాపై స్పష్టమైన ప్రకటన అధికారికంగా విడుదల చేయాలని రైతన్నలు కోరుతున్నారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో వానకాలం, యా సంగి సీజన్లు ప్రారంభం కాగానే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం నేరుగా రైతుల ఖాతాల్లో జమయ్యేది. సంబంధిత కర్షకుల మొబైల్స్‌కు మెసేజ్‌లో వచ్చేవి. కానీ ప్రస్తుత ప్రభుత్వం యాసంగి సీజన్ ముగిసినా రైతుభరోసాపై ఎటువంటి నిర్ణయయిం తీసుకోక పోవడంతో ఏంచేయాలో పాలు పోవడం లేదు. ఓవైపు రైతు భరోసా ఇవ్వకుండా.. మరోవైపు సరపడా ఎరువులను సరఫరా చేయడంలో సర్కార్ విఫలమ వడంతో అన్నదాతలకు అరిగోస తప్పడం లేదు.

### హీలింగ్ క్యాపిటల్‌గా

# హైదరాబాద్

డేటా సైన్స్, డిజిటల్ ఆవిష్కరణలతో 'హెల్త్ కేర్' అనుసంధానం

సైన్స్, డేటా, హ్యూమానిటీ కలిసి పనిచేస్తేనే సమాజానికి మేలు

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**వాస్తవం : హైదరాబాద్:**

ఫార్మా రాజధానిగా అంతర్జాతీయ స్థాయిలో దూసుకుపోతున్న హైదరాబాద్‌ను హీలింగ్ క్యాపిటల్ గా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేలా, అవకాశాలను అందిపుచ్చుకునేలా హెల్త్ కేర్‌ను... డేటా సైన్స్, డిజిటల్ ఆవిష్కరణలతో అనుసంధానించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. లండన్ కేంద్రంగా పనిచేసే PHUSE' ఆధ్వర్యంలో PHUSE APAC Connec 2026' పేరిట హెచ్ఐసీసీలో నిర్వహించిన సదస్సులో క్లినికల్ రీసెర్చ్, డేటా సైన్స్ అనుసంధానంపై దేశ, విదేశాల నిపుణులు మేధోమథనం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన ఈ కాన్ఫరెన్స్ ముగింపు వేడుకకు మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... హెల్త్ కేర్ భవిష్యత్తు రాబోయే రోజుల్లో క్లినికల్ సైన్స్, ఏఐ, రియల్ వరల్డ్ ఎవిడెన్స్ మేళవింపుపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ముఖ్యంగా క్లినికల్ రీసెర్చ్ లో విప్లవాత్మక మార్పులొస్తాయని, టెక్నాలజీ కీలక పాత్ర పోషించబోతుందన్నారు. ఇలాంటి తరుణంలో అందుకు అవసరమైన ఎకో సిస్టంను ఇప్పటి (మిగతా9లో..)

## టారిఫ్‌లపై మారని ట్రంప్



9లో..



# దేశంలో 32 ఫేక్ యూనివర్సిటీలు

### జాబితా విడుదల చేసిన యూజీసీ

**న్యూఢిల్లీ:** దేశంలో అర్హత లేని ఫేక్ యూనివర్సిటీలు 32 ఉన్నట్లు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ గుర్తించింది. ఆ యూనివర్సిటీల జాబితాను శనివారం తాజాగా విడుదల చేసింది. వీటిలో చదివే, చదవాలనుకొనే విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో పనిచేసే యూజీసీ దేశంలో కొనసాగుతున్న యూనివర్సిటీల అర్హతలపై సమీక్ష చేస్తుంది.యూజీసీ చట్టం ప్రకారం అర్హత లేని యూనివర్సిటీలు ఇచ్చే డిగ్రీలు, పీజీలు చెల్లవు. తాజా జాబితా ప్రకారం ఏపీలోని గుంటూరులో ఉన్న క్రిస్ట్ న్యూ టెస్ట్‌మెంట్ డీమ్డ్ యూనివర్సిటీ, విశాఖ పట్నంలోని బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియాలు నకిలీవి. రాష్ట్రాల వారీగా చూస్తే ఢిల్లీలో 12, యూపీలో 4, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌లో రెండు చొప్పు నకిలీ యూనివర్సిటీలు ఉన్నట్టు తేలింది.

### మార్చి 31లోగా

# దేశంలో నక్సలిజం అంతం

### మంత్రి అమిత్ షా

**గౌహతి:** మార్చి 31 లోగా దేశం నుంచి నక్సలిజాన్ని నిర్మూలించనున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. 87వ సీఆర్పీఎఫ్ డే పరేడ్‌లో ఆయన పాల్గొన్నారు. జమ్మూకశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ దళాలు కీలక పాత్ర పోషించినట్లు ఆయన చెప్పారు. అక్కడ రాళ్లు రువ్వే ఘటనలు సున్నాకు పడిపోయినట్లు వెల్లడించారు. మణిపూర్‌లోనూ వర్గ హింసను ఆ దళాలు కట్టడి చేసినట్లు చెప్పారు. కేవలం మూడేళ్లలో మావోయిస్టుల వెన్ను విరిచినట్లు సీఆర్పీఎఫ్‌ను మంత్రి షా కీర్తించారు. సీఆర్పీఎఫ్‌పై నమ్మకంతో కాన్ఫడెంట్‌గా చెబుతున్నానని, దేశంలో 2026 మార్చి 31వ తేదీ వరకు నక్సల్ సమస్యను నిర్మూలించనున్నట్లు షా తెలిపారు. చత్తీస్‌ఘడ్-తెలంగాణ బోర్డర్‌లో ఉన్న కర్రెగుట్టలో ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌ను చేపట్టిన దళాలపై మంత్రి షా ప్రశంసలు కురిపించారు. ఆ ఆపరేషన్‌లో గత ఏడాది ఏప్రిల్, మే మధ్య కాలంలో 31 మంది నక్సల్స్ మరణించారు. సుమారు 46 డిగ్రీల ఎండలో ఆ ఆపరేషన్ చేపట్టినట్లు చెప్పారు. నక్సల్స్ ఆధీనంలో ఉన్న ఆ కొండల్ని విముక్తి చేసేందుకు కేంద్ర రిజర్వ్ పోలీసులు దళాలు అత్యంత ధైర్యాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు.పదేళ్ల క్రితం దేశంలో మూడు అతిపెద్ద హాట్‌స్పాట్ కేంద్రాలు ఉండేవని, జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం, ఈశాన్యంలో చొరబాటులు, చత్తీస్‌ఘడ్



అడవుల్లో నక్సలిజం పెద్ద సమస్యగా ఉండేవని, కానీ ఇప్పుడు ఆ ప్రాంతాలు ప్రగతి, శాంతికి సంకేతంగా మారాయన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో 700 మంది సీఆర్పీఎఫ్, నక్సల్ ప్రాంతాల్లో 780 మంది, జమ్మూకశ్మీ ర్‌లో 540 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు మంత్రి వెల్ల డించారు. వీరి త్యాగాల వల్ల ఒకప్పుడు హింసకు కేంద్ర బిందువులైన ఆ ప్రాంతాలు ఇప్పుడు శాంతియుతంగా మారాయన్నారు.

## సఫారీలతో సై

### నేడు భారత్‌తో సూపర్-8 పోరు

### టీ20 ప్రపంచకప్ టోర్నీ



9లో..

**ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్‌లో భారత్ మరో కీలక పోరుకు సిద్ధమైంది. ఆదివారం మొతెరా స్టేడియం వేదికగా టీమ్ఇండియా, దక్షిణాఫ్రికా మధ్య సూపర్-8 మ్యాచ్ జరుగనుంది**

### పరువు నష్టం కేసులో

# రాహుల్‌గాంధీకి ఊరట

### బెయిల్ ఇచ్చిన భివాండీ కోర్టు

పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఊరట లభించింది. మహారాష్ట్రలోని భివాండీ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. మహాత్మాగాంధీ హత్య వెనుక ఆరెస్సెస్ హస్తం ఉందని 2014లో రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ ఆరెస్సెస్ కేసు వేసింది.మహారాష్ట్రలోని భివాండీ కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. శనివారం జరిగిన విచారణకు రాహుల్ గాంధీ స్వయంగా కోర్టుకు హాజరయ్యారు. ఈ క్రమంలో న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. 2014 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మహారాష్ట్రలోని సోనాలే గ్రామంలో జరిగిన ర్యాలీలో రాహుల్ గాంధీ పా



ల్గొన్నారు. అక్కడ ఆయన మాట్లాడుతూ.. ఆరెస్సెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. మహాత్మా గాంధీ హత్య వెనుక సంఘ్ హస్తం ఉందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. దాంతో రాహుల్ వ్యాఖ్యలు ఆర్ఎస్ఎస్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొంటూ.. అప్పట్లో సంఘ్ కార్యకర్త రాజేష్ కుంటే మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదుచేశారు. ఆ కేసు విచారణలో ఇప్పుడు రాహుల్‌గాంధీకి బెయిల్ మంజూరయ్యింది.

## గంగానగర్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో

# ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి విరాళం అందజేత**

**వాస్తవం : గోదావరిఖని టౌన్**



స్థానిక గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం గంగానగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి ఉదారంగా విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వ్యాల హరీష్ రెడ్డి మాట్లాడుతూ,ఆలయ అభివృద్ధి ప్రతి భక్తుడి బాధ్యత అని,ధార్మిక కార్యక్రమాలు సమాజానికి ఆధ్యాత్మిక చైతన్యం కలిగిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోటీబీజికేఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోలాడి శ్రీనివాస రావు, పరశురాములు,భయపు రాజిరెడ్డి, రమేష్,కాసర్ల సురేష్,అడ్డగట్ల గోపి, నడిపెల్లి సాయి,కటకనేని శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు., ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మంచినీటి ఎద్దడి

# నివారణకు చర్యలు

**పాములపర్తి 8వ వార్డులో నూతన బోరుబావి ప్రారంభం**



**మార్కుక్ : వాస్తవం :**

వేసవికాలంలో తలెత్తే మంచినీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని మండల పరిధిలోని పాములపర్తి గ్రామ 8వ వార్డులో శనివారం నూతన బోరుబావిని ఏర్పాటు చేసి ప్రారంభించారు. స్థానిక ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యగా ఈ బోరుబావి ఉపయోగపడనుందని మాజీ ఎంపీపీ పాండు గౌడు, టిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్, అన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉండకుండా అవసరమైన మరిన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకిషన్, వార్డు సభ్యులు నీరుడి రాజు, మ్యాకల శ్రీనివాస్, బోయిని మల్లేష్, దండు కరుణాకర్, చెక్కల వరలక్ష్మి స్వామి పాల్గొన్నారు. అలాగే చిన్నబోయిన నర్సింలు, రాజు, దండు మహేష్, లెంకల కిష్టయ్య, చెక్కల రాములు, చెక్కల భాస్కర్ తదితరులు ఉన్నారు.

# అన్ని సబ్జెక్టులు చదివి రాయాలి

**గత ప్రశ్నాపత్రాలు సాధన చేయాలి**

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**అల్మాస్ పూర్ వద్ద ఉన్న కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ**

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

పదో తరగతి విద్యార్థులు అన్ని సబ్జెకులు చదివి రాయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తరగతి గదుల్లో బోధన కొనసాగుతుండగా పరిశీలించారు. పదో తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. అన్ని సబ్జెక్టుల సిలబస్ పూర్తి అయిందా అని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు. సైన్స్ కు సంబంధించి ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో నాడీకణ నిర్మాణ నమూనాను బోర్డుపై గీసి దాని భాగాలు వివరిం చాలని సూచించారు. పలువురు విద్యార్థులు గీయగా, వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని తెలిపారు. విద్యార్థులు ఒక ప్రణాళిక రూపొందించుకొని ప్రతి సబ్జెక్ట్‌కు సంబంధించి గత ప్రశ్నాపత్రాలు సాధన చేయాలని సూచించారు. ఆ సమాధానాలను మరోసారి సమీక్ష చేసుకోవాలని పేర్కొన్నారు. పదో తరగతి మార్కులే ఉన్నత విద్యాభ్యాసంలో కీలకంగా మారుతాయని వివరించారు. ఇప్పటి అంశాలే రానున్న తరగతుల్లో మరింత విస్తృతంగా ఉంటాయని తెలిపారు. మంచిగా చదివి వివిధ ఉన్నత ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. కెరీర్‌లో స్థిరపడిన తరువాతే మిగితా విషయాలు ఆలోచించాలని సూచించారు.



**నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**

విద్యాలయంపైన అదనపు తరగతి గదుల నిర్మాణాలపై టీజీఈడబ్ల్యూఐడీసీ ఏఈల నుంచి ఆరాతీశారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌ఆదేశించారు.



## మానాల- మర్రిమడ్ల

# తారు రోడ్డు పనులు ప్రారంభం

**అభినందించి ప్రజలు ధన్యవాదాలు**



**వాస్తవం : రుద్రంగి**

రుద్రంగి మండలం మానాల నుండి మరిమడ్ల వరకు నిర్మించే తారు రోడ్డు పనులు శనివారం ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా పనులు జాప్యం కాగా ఈసారి పనులు ప్రారంభించడం పట్ల ప్రజలందరు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పది సంవత్సరాలుగా రోడ్డు పనులు వేయక వదిలి వేసిన బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్, రాష్ట్ర కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డిలకు హృదయపూర్వక నమస్కారములు ఉమ్మడి మానాల గ్రామపంచాయతీ పరిధిలోగల ప్రజలందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మ్యాపింగ్ లేని భూముల రీ సర్వే

**వాస్తవం : లక్ష్మణ చందా**



తెలంగాణ ప్రభుత్వం మ్యాపింగ్ లేని భూముల విషయంలో ఎన్నో సమస్యలు రైతులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులు యొక్క సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని భూభారతి భూముల రీ సర్వే చేయించడం జరుగుతుంది. ఇందులో భాగంగా శనివారం రోజున లక్ష్మణ్ చందా మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీని ఎంపిక చేసుకోవడం జరిగింది. ఇట్టి కార్య క్రమంలో భాగంగా శనివారం మల్లాపూర్ గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ చందా మండల తహసిల్దార్ సరిత,ఆర్ ఐ నరేందర్ రెడ్డి మండల సర్వేయర్ రమ్య , మల్లా పూర్ గ్రామ జిపిఓ రవి మనోహర్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ ఉడుత స్వప్న ఉప సర్పంచ్ ముత్యం మరియు గ్రామ పెద్దలు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్

# కో- ఆప్షన్ సభ్యుల రేసులో మహమ్మద్ మొబిన్

**వాస్తవం: గోదావరిఖని :**



పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యుల ఎంపికలలో ముస్లిం మైనార్టీ యువజన నాయకుడు మహమ్మద్ మోబిన్ పేరు ప్రచారంలో ఉంది. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ కార్పొరేషన్ జనరల్ సెక్రటరీగా పని చేస్తూ.. మైనార్టీల సమస్యలను పరిష్కరిస్తూ.. పార్టీలో నిబద్ధతతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేసిన మహమ్మద్ మోబిన్ కో-ఆప్షన్ మెంబర్‌గా అర్హుడు అని ఆయన ఎంపికపై ఆశావాహులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# వేములవాడ మున్సిపల్ చైర్మెన్ బాధ్యతల స్వీకరణ

**ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన చైర్మన్‌గా పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్‌లు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ...పదవి బాధ్యతలు చేపట్టిన నూతన మున్సిపల్ పాలకవర్గనికి ప్రజల సమస్యల పరిష్కారం ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని స్వదినియోగం చేసుకోవాలని,గత ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని,ఎన్నికలో మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగిరేలా ఆశీర్వాదాలు అందించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకు పోతూ మందుకు పోవాలని,వేములవాడ పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధికి నూతన పాలక వర్గం పాటు పడుతుందని,నూతన పాలకవర్గం ప్రజల ఇచ్చిన అవకాశాన్ని స్వదినియోగం చేసుకోవాలని కోరారు.

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చెయాలి

**జైపూర్ ఎంపీడీఓ సత్యనారాయణ**



**జైపూర్ : వాస్తవం:**

జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామాన్ని శనివారం సందర్శించి గ్రామ పంచాయతీలో ప్రతి రోజు శానిటేషన్ పనులు చేపట్టాలి ఉపాధి హామీ కూలీలకు సరైన వేతనాలు చెల్లించాలి మిట్టపల్లి గ్రామ పంచాయతీలోని ఫారెస్ట్‌లో జరుగు తున్న ఎన్ఆర్జీఎస్ పనులను స్వయంగా నడుచుకుంటూ వెళ్లి పరిశీలించారు. అలాగే అంగన్వాడి కేంద్రం సందర్శించారు. కొమ్ముగూడెం అంగన్వాడి భవనం ఇందిరమ్మ ఇండ్లు సీసీ రోడ్లు పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మనోహర్ ఏపీవో బాలయ్య గ్రామపంచాయతీ కార్యదర్శి సాయికిరణ్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో గొర్ల-మేకల అంగడి ప్రారంభం



**వాస్తవం:ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం రోజు గొర్ల- మేకల అంగడిని ఘనంగా ప్రారంభించారు. ఉదయం 9.30 గంటలకు గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలగందుల నరసింహులు, పాలకవర్గ సభ్యులు, ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కలిసి కొబ్బరి కాయ కొట్టి అంగడిని ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వ్యాపారస్తులు, రైతులు మేకలు, గొర్రెలను తీసుకుని వచ్చి కొనుగోలు- అమ్మకాలు నిర్వహించారు. ప్రారంభమైన తొలి రోజే సుమారు ఐదు లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. మండల ప్రజలు ఎల్లారెడ్డిపేటలోనే మేకల-గొర్ల అంగడి నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. స్థానికంగా సానుకూల ధరలకు కొనుగోలు- అమ్మకాలు జరగడం రైతులు, వ్యాపారస్తులకు ఎంతో మేలు చేస్తుందని వారు పేర్కొన్నారు. అంగడికి అవసరమైన నీటి సౌకర్యం కల్పిస్తామని సర్పంచ్ ఎలగందుల నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాలకవర్గ సభ్యులు, మాజీ జెడ్పిటిసి లక్ష్మణరావు, ఎంపిటిసిలు మరియు వివిధ గ్రామాల నాయకులు హాజరయ్యారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**సర్పంచ్ పంజా స్వామి**



**వాస్తవం:దౌల్తాబాద్, ఫిబ్రవరి 21:**

విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సర్పంచ్ పంజా స్వామి అన్నారు. శనివారం గాజులపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు. పిల్లలకు పోషకాహారం ఎంతో అవసరమని, నాణ్యమైన ఆహారం అందితే విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. వంటశాల పరిశుభ్రత, భోజన నాణ్యత, పాత్రల శుభ్రత తదితర అంశాలను ఆయన పరిశీలించి, ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు, నవీన్ రెడ్డి, నర్సింలు, రజిత, జ్యోతి పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యలో నూతన కోర్స్‌పై అవగాహన



**వాస్తవం : లక్ష్మణ చందా**

లక్ష్మణ చందా మరియు మామడ మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విద్యలో నూతనంగా ప్రవేశపెట్టిన ఆటోమేషన్ అండ్ రోబోటిక్ కోర్స్ గురించి మరియు భవిష్యత్తులో సాంకేతిక విద్య వల్ల కలిగే లాభాల గురించి నిర్మల్ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకుడు టి విజయ్ కుమార్ విద్యార్థులకు వివరించారు.

## నేడు స్వామి వారి తృతీయ వార్షికోత్సవం

**వాస్తవం-ముప్కాల్:**ముప్కాల్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి తృతీయ వార్షికోత్సవం ఘనంగా చేపట్టను న్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం రోజు ఉదయం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణంతో పాటు అన్నదాన సత్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం అభిషే కం, నూతన వస్త్రాలంకరణ, హోమం తదనంతరం భక్తుల సౌక ర్యార్థం అన్నదాన సత్రం ఉంటుందన్నారు. కావున భక్తు లు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవం విజయవంతం చేయాలని కోరారు.

### జైపూర్ మండల బీసీ జేఏసీ ఆఫీసుకు

# బీరువా విరాళం



**వాస్తవం: జైపూర్ ఫిబ్రవరి 21**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని బీసీ జేఏసీ ఆఫీసుకు శివ్వరం గ్రామ నివాసి అయినా తిప్పని రాజ గౌడ్ బీరువా విరాళంగా అందించారు. బీసీ జేఏసీ నాయకులు మార్త మారుతి కోఆర్డినేటర్,మండల బిసి జేఏసీ కన్వీనర్ వేముల మల్లేష్ , ఆవిడపు గణేష్ మాజీ సర్పంచ్, బోయిని సంపత్ ఎక్స్ ఎంపీటీసీ, తదితరులు మాట్లాడుతూ జైపూర్ మండలంలోని పార్టీలకతీతంగా బీసీలం అందరం ఏక తాటిపై నిలబడి మన హక్కులు మనం సాధించుకోవాలని ఏ ఒక్క బీసీకి అన్యాయం జరిగిన సంఘటితంగా పోరాడాలని బీసీ నాయకులు తెలియజేశారు బీసీ ఆఫీసుకు బీరువా డొనేట్ చేసిన రాజా గౌడ్‌ను అభినందించారు. జిల్లా లోనే జైపూర్ బీసీ ఆఫిసు ఆదర్శంగా తీర్చిదిద్దుతామని బీసీలకు ఎలాంటి సమస్య వచ్చిన నేరుగాఆఫిసుకు వచ్చి సంప్రదించవచ్చని తెలియజేశారు.

## నేడు హనుమాన్ దేవాలయ రెండవ వార్షికోత్సవం



**వాస్తవం:ఎల్లారెడ్డిపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయ రెండవ వార్షికోత్సవం ఆదివారం జరుగుతుందని సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య శనివారం తెలిపారు. నూతనంగా ఆంజనేయస్వామి పల్లకిని నిర్మాణం చేసి ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని కూడా ప్రతిష్టిస్తున్నారని అన్నారు. ఆదివారం ఉదయం పల్లకి సేవలో స్వామివారి ఊరేగింపు భజనలతో అత్యంత వైభవంగా శోభాయాత్ర జరుపుతామన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజాబాట

## ఏఈ రాజ్ కుమార్



**వాస్తవం:మనోహరాబాద్:**

క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే విద్యుత్ శాఖ ప్రజాభాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏఈ రాజ్ కుమార్ తెలిపారు.ఇందులో భాగంగా శనివారం మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో విద్యుత్ అధికారులు ప్రజాబాట కార్యక్రమం చేపట్టారు.ప్రజల నుంచి విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ట్రాన్స్ ఫార్మర్ చుట్టుప్రక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పరిసర ప్రాంతం అంతా శుభ్రపరిచారు. అనంతరం ఏఈ రాజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సమస్యలు ఎలాంటివి తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు పాల్గొన్నారు..

# క్రమశిక్షణతో ప్రజల మన్నలను పొందాలి

## జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య



**వాస్తవం: సిరిసిల్ల**

క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజల మన్ననలను పొందేల పనిచేయాలని, ఆరోగ్య పట్ల శ్రద్ధ వహిస్తు నిత్యజీవనంలో వాకింగ్ వ్యాయామంతో భాగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయ అవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ మహేష్ బిగితే ఆదేశాల మేరకు శనివారం జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్,సివిల్,హోమ్ గార్డ్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు.పరేడ్ లో భాగంగా సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ లను జిల్లా అదనపు ఎస్పీ చంద్ర య్య పరిశీలించారు.ఈ సందర్బంగా అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ.... పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ప్రతి రోజు ఉదయాన్నే కనీసం ఒక అరగంట వ్యాయామం, నడక ఏదో ఒకటి చేయాలని,సాధ్యమైనంత వరకు బయట ఆహారం తినడం మానివేయాలన్నారు.ఈ పరేడ్‌లో ఆర్ఐలు, సిఐలు కృష్ణ, మధు కర్,యాదగిరి, రమేష్,ఎస్ఐలు కిరణ్ కుమార్, సాయి కిరణ్, జునైద్, సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ తప్పిదాలను కాంగ్రెస్‌పై నెట్టడం సరికాదు

**- ప్రజా వ్యతిరేకతను కాంగ్రెస్‌పై మోపొద్దు**

**- ఆర్అండ్ఆర్ కాలనీ ఘటనలో కాంగ్రెస్‌కు సంబంధం లేదు**

**- బీఆర్ఎస్ నేతలపై నమోదైన కేసులు వారి చర్యల ఫలితం**



**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**

బీఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులను కాంగ్రెస్‌పై మోపడం సరికాదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ కందూరి ఐలయ్య అన్నారు. గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్ అండ్ ఆర్ కాలనీలో బీఆర్ఎస్ నిర్వహించిన సమావేశంలో చోటుచేసుకున్న ఘటనకు కాంగ్రెస్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రజల్లో బీఆర్ఎస్‌పై నెలకొన్న వ్యతిరేకత కారణంగానే అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు జోక్యం చేసుకుని కొందరు బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. ఆ కేసులను కాంగ్రెస్‌పై మోపడం అన్యాయమన్నారు.ఇటీవల కొందరు బీఆర్ఎస్ నేతలు అవాస్తవ ఆరోపణలు చేయడం బాధాకరమని, ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. గజ్వేల్ మాజీ ఎమ్మె ల్యే నర్సారెడ్డి మార్గదర్శకత్వంలో కాంగ్రె స్ కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేస్తున్నారని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు తెలిపిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో 8వ వార్డు కౌన్సిలర్ గూగు లోతు రమేష్, 12వ వార్డు కౌన్సిలర్ నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎడ్ల నర్సింలు, లష్కర్ రమేష్, కరెళ్ల ప్రవీణ్, చీరబోయిని రమేష్, గౌర స్వామి, కూరాకుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ధ్వజస్తంభం కొరకు విరాళం అందజేత



**వాస్తవం -ముప్కాల్**

ముప్కాల్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ధ్వజస్తంభం కొరకు ఇత్తడి తొడుగు సహకరనికై ముప్కాల్ వాస్తవ్యులైన ఉమ్మడి మాజీ జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సావ్వ-నర్సారెడ్డి దంపతులు శనివారం రోజు ఉదయం ఒక లక్ష ఒక వెయ్యి రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు ఆ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, గురడి కాపు సంఘ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో నర్సరీ పనులకు శ్రీకారం



**వాస్తవం:కాటారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో ఈ సంవత్సరానికి నర్సరీ పనులకు గ్రామ సర్పంచ్ ఇనుగాల లింగయ్య శ్రీకారం చుట్టారు. గ్రామ అభివృద్ధి,పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపట్టిన నర్సరీ పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామంలో పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ఎక్కువ సంఖ్యలో మొక్కలు పెంచడం అవసరమని పేర్కొన్నారు. నర్సరీ ద్వారా గ్రామానికి అవసరమైన మొక్కలను సిద్ధం చేసి హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, బయ్యారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జాగిరి రాజబాబు, జంబుల బాపు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన సందర్భంగా**

# పటిష్ట భద్రత ఏర్పాట్లు

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే



**వాస్తవం: గంభీరావుపేట**

గంభీరావుపేట మండలంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.పర్యటన దృష్ట్యా గంభీరా వుపేట మండలంలో ఏర్పాట్లను,హెలిప్యాడ్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే శనివారం స్వయంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి,అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రత చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు.జిల్లా ఎస్పీ వెంట ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్, ఎస్ఐ అనిల్కుమార్ పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# జాతీయ వాలీబాల్ పోటీల్లో మరిపెడ విద్యార్థిని

**- పశ్చిమ బెంగాల్‌లో జరిగే పోటీల్లో తెలంగాణ కెప్టెన్ గా బాధ్యతలు**

**వాస్తవం మరిపెడ:**

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మునిసిపాలిటీలోని మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే విద్యార్థిని రాచమళ్ల శృతి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఎన్ అనిత, పీడీ శ్రీలత శనివారం తెలిపారు. జిల్లాలోని నర్సింహులపేట మండలం లోని జయపురం గ్రామానికి చెందిన రాచమళ్ల విజయ్ ఉమా దంపతుల చిన్న కుమార్తె మరిపెడ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. ఈ నెల 2వ తేదీన హన్మకొండ జేఎన్ స్టేడియంలో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చంతో నిజామాబాద్ పోటీలకు ఎంపికైంది. అనంతరం ఈ నెల 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో శృతి పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చింది. దీంతో 46వ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పీడీ తెలిపారు. కాగా ఈ నెల 24 నుంచి మార్చి 1వ తేదీ వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని బండెల్ హెబ్లీలో జరగపోయే పోటీల్లో అండర్-16 వాలీబాల్ పోటీలకు తెలంగాణ కెప్టెన్ గా పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ



సందర్భంగా ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించారు.

# ఎన్నికల మాటను నిలబెట్టిన కౌన్సిలర్ బోనాల సాగరిక -శివ



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ మున్సిపల్ ఎన్నికలో 23వ వార్డు పరిధిలో వివాహం జరిగే ప్రతి కుటుంబానికి రూ.20 వేలు మేన మామ కట్నంగా అందజేస్తానని హామీ ఇచ్చిన కౌన్సిలర్ బోనాల సాగరిక శివ, ఆ మాటను నిలబెట్టుకున్నారు.వార్డు పరిధిలో శనివారం ఓ వివాహ వేడుకకు హాజరైన సాగరిక-శివ వధూవరులను ఆశీర్వదించి ప్రకటించిన ఆ మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కార్యరూపంలో చూపడంతో స్థానికులు అభినందనలు తెలిపారు.ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని, భవిష్యత్తులో కూడా వార్డు అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తానని బోనాల సాగరిక శివ పేర్కొన్నారు.

# మద్యం మాఫియాపై చర్యలు ఉండవా?

**ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులను అరికట్టాలి**

**ప్రతి కిరాణా కొట్టు బెల్ట్ షాపే**

**వసూళ్ల మత్తులో సంబంధిత అధికారులు**

**బెల్టు షాపులు నివారించడంలో శూన్యం**

**మద్యం చట్టాన్ని అనుసరించే అధికారులు ఎక్కడ?**

**బెల్ట్ షాపులనును తక్షణమే రద్దు చెయ్యాలి**

**ఆదివాసీ నాయకుల డిమాండ్**

**చర్ల : వాస్తవం**



మండలంలోని ప్రతి గ్రామంలో బెల్టు షాపుల ఊపు అందుకుంది, ప్రతి గ్రామంలో కిరాణా కొట్టు లేని గ్రామం ఉన్నదేమో కానీ, మద్యం బెల్ట్ షాపులు లేని గ్రామం అంటూ లేదు, దీనికి కారణం విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు, మద్యం చట్టాలని అమలు చేసే అధికారులు వసూళ్ల మత్తులో ఉండటమే.. మద్యం వ్యాపారుల కనుసన్నల్లో నడుస్తున్నా బెల్ట్ షాపులను తక్షణమే తొలగించాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇర్ప రాజు దొర డిమాండ్ చేశారు.శనివారం పత్రిక ప్రకటన విడుదల చేస్తూ.. ఈ విధంగా మాట్లాడారు ఈ విషయమై అధికారులు స్పందించకుంటే " ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో చర్ల మండలంలో ఉన్న ఏజెన్సీ ఆదివాసీ గ్రామల్లో ఉన్న బెల్ట్ షాపులు పై దాడులు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు..చర్ల మండలంలో మద్యం శాఖ అధికారులు, మద్యం వ్యాపారులు వారి మనసులతో ఏర్పాటు చేసుకున్న వందలాది బెల్ట్ షాపులను అరికట్టకుండ చోద్యం చూడటాన్ని అధికారులను అనుమానించాల్సి వస్తుందని ఆదివాసీ హక్కుల పరిరక్షణవేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప. రాజు దొర పేర్కొన్నారు. కనీస నిబంధనలు పాటించడం లేదని అడుగు అడుగునా ఎటు చుసిన బెల్ట్ షాపులు కనిపిస్తున్నాయని. మద్యం షాపుల్లో అయితే ఎమ్మార్పీ ధరలకే విక్రయించాల్సి వస్తుందనీ. మద్యం వ్యాపారులే బెల్ట్ షాపుల్లో అయితే ప్రతి బాటిల్ కి 50 రూపాయలు అదనంగా పెంచి విక్రయించొచ్చని. మద్యం షాపుల్లో లేని అన్ని రకాల బ్రాండ్స్, బెల్ట్ షాపుల్లోకి పంపించి మద్యం ప్రియులను విచ్చలవిడిగా దోచుకుంటున్నారని ఈ దోపిడీని అరికట్టాలని ఆదివాసీహక్కుల పరిరక్షణవేదిక డిమాండ్ చేస్తుందన్నారు. బెల్ట్ షాపులు నియంత్రణ పై మద్యం శాఖ అధికారులు కనీస దృష్టి కూడా పెట్టడం లేదని అన్నారు. మద్యం వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఉంటే అధికారులు చోద్యం చూడటం తగదన్నారు. మద్యం వ్యాపారులకు బెల్ట్ షాపులకు ఉన్న లింకు ప్రజలకు అర్థం అవుతున్న అధికారులు మాములు మత్తులో ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నా రని వాపోయారు, బెల్ట్ షాపులు రద్దు కోసం యువత తో అన్ని గ్రామాల్లో ఉద్యమం కార్యాచరణ ప్రణాళిక ప్రక్రియ ఏర్పాటు చేస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమపరిషత్ మండల అధ్యక్షులు కంగాల. అభిరామ్, ఇరప.రాంబాబు,కణితి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటా

## మాజీ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి



**వాస్తవం : జూబ్లీహిల్స్**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ రాజీవ గాంధీ నగర్, టీ అంజయ్య నగర్, గాంధీ నగర్, బ్రహ్మ శంకర్ నగర్‌లో శనివారం పర్యటించారు మాజీ కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి. కార్పొరేటర్‌గా ఆయన చేపట్టిన అనేక అభివృద్ధి పనుల కొనసాగింపుగా, ప్రస్తుతం నిలిచిపోయిన పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగింది. స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకున్న ఆయన, పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, మౌలిక వసతుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటానని, డివిజన్ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# జీవన స్రవంతి సిరి మాతృభాషా

## కొండేల మారుతి




**వాస్తవం : మంథని**

జన జీవన ఔన్నత్య బాటకు మాతృ భాష మహా సిరి సంపద లాంటిదని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండేల మారుతి అన్నారు.శనివారం జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా స్థానిక మేరి మీడియా ట్రిక్స్ హైస్కూల్ తెలుగు పండితులను సత్కరించారు.తెలుగు పండితుల సత్కార కార్యక్రమం నకు హెడ్మిస్ట్రెస్ ముఖ్య అతిథి గా హాజరై తల్లిభాషను ఆదరించాలని ఆమే ప్రసంగంలో కొరారు.తెలుగు పండితులు శ్రీమతి ఉషా,లలిత స్వప్న, కవిత,సుమలత, లను శాలువాలతో సన్మాన క్రమం నకు మంజుల టీచర్ సమన్వయకురాలిగా వ్యవహరించారు. స్వచ్ఛంద సంస్థ స్ఫూర్తి దాయక కార్యక్రమాల నిర్వహణలో సహరిస్తున్న మేరీ మీడియా ట్రిక్స్ హైస్కూల్ సిబందికి,యజమాన్యంకు యంవివై అధ్యక్షుడు కొండేల మారుతి కృతజ్ఞతలు తెలిపారు.

# కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

## మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్

**వాస్తవం : అందోల్**



బృందావన్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేస్తామని అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, చిట్టిబాబులు ఉద్ఘటించారు. శనివారం నాడు కాలనీ పెద్దలు వారికి మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడారు.మూడవ వార్డులోని బృందావన్ కాలనీలో ఏ సమస్యలు ఉన్నతమ దృష్టికి తీసుకు రావాలని సత్వరమే అట్టి సమస్యలను పరిష్కరిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు పట్టణంలోని రెండవవాడు కౌన్సిలర్ రాజశేఖర్ను మూడవవాడు కౌన్సిలర్ మరి అరుణ కుమారి 12వ వార్డు కౌన్సిలర్ కోరబో యిన సరస్వతిని 19వ వార్డు కౌన్సిలర్ అల్లే మంజులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నాని, అల్లే శ్రీకాంత్,ప్రదీప్,అనిల్ పాల్గొన్నారు.

## ఆందోల్ ప్రజల ఉపాధి కోసం

# పరిశ్రమలు ఏర్పాటుకు కృషి

### ఆర్ఆర్ డి డిస్టలరీ ప్రారంభోత్సవంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ

**వాస్తవం : అందోల్**





అందోల్‌లోని నిరుద్యోగ మహిళలకు ఉపాధి కల్ప నసే లక్ష్యంగా ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం నాడు సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలోని పోసానిపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఆర్ డి డిస్టలని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు, మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు ఆర్ ఆర్. డి డిస్టలరీ ని ఏర్పాటుచేసిన యాజమాన్యాన్ని అభినందించారు. పరిశ్రమలోని అన్ని విభాగాలను పరిశీలించారు. పరిసర ప్రాంతాలలో ఉన్న వారికి ఈ పరిశ్రమలో ఉపాధి కల్పించడాన్ని మంత్రి స్వాగతించారు. ఈ పరిశ్రమ మరింత విస్తరించి రానున్న రోజుల్లో మరో 500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు. నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే కంపెనీలకు ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామన్నారు. అందోల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దామన్నారు. సింగూర్ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గానికి 40,000 ఎకరాలకు సాగునందిస్తున్నామన్నారు. అలాగే మరో లక్ష ఎకరాలకు సాగును అందించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ఆర్ ఆర్ డి డిస్టలర్ ఎండి కొండల నిపుణ్ రెడ్డి, కంపెనీ డైరెక్టర్ త్రిష, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, బండ అభిలాష్ రెడ్డి తీగల నర్సిరెడ్డి సుధాకర్ రెడ్డి,ఆందోల్ జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్లు స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

---

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**వాస్తవం : అడ్డగూడూరు :**

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు. అడ్డగూడూరు మండల పరిధిలోని రేపాక డి గ్రామ శివారులోని మూసి వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా శనివారం ఉదయం ఇసుకను తరలిస్తుండగా పట్టుకుని మూడు టాక్టర్లను అడ్డగూడూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి, లోడ్ంగి శ్రీకాంత్, ముక్కాముల మల్లేష్, కన్నా స్వామిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గ్రామ అభివృద్ధి చెందాలంటే పాలకవర్గం కీలక పాత్ర

### ఎంపీడీవో గాంభీ రావు పేట తిరుపతి

**వాస్తవం : రామగుండం రూరల్**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పాలకవర్గానికి అంతర్గాం ఎంపీడీఓ గాంభీ రావు పేట తిరుపతి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తిరుపతి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామ పాలకవర్గం ఎప్పటికప్పుడు గ్రామ సమస్యలను తెలుసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని, గ్రామ పాలక వర్గ సభ్యులకు పరిపాలనపై అవగాహన చేస్తూ, వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్పిస్తూ. అందరూ కలిసికట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్న నాడే గ్రామం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీకి ప్రభుత్వము నుండి వచ్చే నిధులను దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధికి వినియోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బైరి వేణుమాధవ్, మామిడి కరుణాకర్, ఏపీఓ రమేష్ శిక్షణ నిర్వా హకులు ఎన్ రాజిరెడ్డి ,కే రమేష్ , సాగర్ రావు, ప్రసాద్ ,మోహన్ ,వివిధ గ్రామాల కార్యదర్శులు, గ్రామాల పాల కవర్గ సభ్యులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

### వ్యవసాయ యువకులకు

## ప్రభుత్వం అండగా ఉండాలి

### రాజేశ్వర్ మాజీ జెడ్పీటీసీ

**వాస్తవం : లక్ష్మణచాంద:**

వ్యవసాయ యువకులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడాలని తాజా మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని ప్రజా ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడారు. రోజు రోజుకి దేశానికి అన్నం పెడుతున్న యువ రైతులకు పెళ్లి చేసుకోవడం కష్టంగా కష్టంగా ఉందన్నారు. వ్యవసాయం చేసే యువకులకు పిల్లనివ్వడానికి ఎవరు ముందుకు రావడం లేదని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంకు అన్ని వ్యవసాయ సంఘాలు ఇచ్చిన సూచన వలెనే మన తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పార్టీల నాయకులు ముందుకు వచ్చి తెలంగాణలో కూడా వ్యవసాయం చేసే యువకులకు పిల్ల పేరిట రాష్ట్ర ప్రభుత్వం తరఫున పది లక్షల రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్ చేసి వివాహం జరిగే లా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే రానున్న కాలంలో ఎవరు వ్యవసాయం చేయడానికి ముందుకు రారని ఆయన తెలిపారు.

## మసీద్‌పల్లిలో ఈతవనం భూమిపై వివాదం

**గౌడ-ముదిరాజ్ వర్గాల మధ్య ఉద్రిక్తత**

**- జీవనాధారమైన ఈత చెట్ల తొలగింపుపై ఆగ్రహం**

**- ఇరువర్గాలను పోలీసులు సముదాయించే ప్రయత్నం**

**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**



సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలోని మసీద్‌పల్లి గ్రామంలో గౌడ సంఘం, ముదిరాజ్ వర్గాల మధ్య ఈతవనం భూమి వివాదం చెలరేగింది. జీవనోపాధిగా భావిస్తున్న ఈత చెట్లను ముదిరాజ్ వర్గానికి చెందిన కొందరు ట్రాక్టర్‌తో ధ్వంసం చేశారని గౌడ సంఘం నాయకులు ఆరోపించారు. గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ... గతంలో గౌడ సంఘానికి సంబంధించిన స్థలం సొసైటీ లేకపోవడంతో ఎల్లమ్మ గుడి ట్రస్ట్ పేరిట నమోదు చేసినట్లు తెలిపారు. అప్పటి ప్రభుత్వంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈత మొక్కలు నాటినట్లు చెప్పారు. మం జీరా పైప్‌లైన్ పనుల సందర్భంలో రెండు ఎకరాల భూమిని ప్రభుత్వం ఇవ్వగా, మిగతా ప్రభుత్వ భూమిని ఎల్లమ్మ గుడి పేరిట రిజిస్ట్రేషన్ చేసినట్లు పేర్కొన్నారు. అప్పటి మంత్రి, ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారులు కూడా హాజరై మొక్కలు నాటినట్లు తెలిపారు. ఇటీవల ఆ భూమి తమదేనంటూ ముదిరాజ్ వర్గానికి చెందిన కొందరు అభ్యంతరం వ్యక్తం చేసి ట్రాక్టర్‌తో కొన్ని ఈత మొక్కలను తొలగించడంతో వివాదం మరింత ముదిరింది. ఇరువర్గాలు రోడ్డుపైకి వచ్చి వాగ్వాదానికి దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని చెట్లు తొలగించిన వారిని గజ్వేల్ ఎక్సైజ్ కార్యాలయానికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎక్సైజ్ ఎస్సై తెలిపారు. తొగుట సీఐ లతీఫ్ సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని ఇరువర్గాలను సముదాయించే ప్రయత్నం చేశారు. గౌడ సంఘం సభ్యులు తమ జీవనాధారమైన ఈత చెట్లను ధ్వంసం చేయడం తీరని నష్టమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివరాం గౌడ్, గౌడ సంఘం నాయకులు జయ వెంకటస్వామి, నరేష్ గౌడ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వార్డు సభ్యులు

# పారదర్శకంగా విధులు నిర్వహించాలి



### వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు ముగింపు

వాస్తవం : దౌల్తాబాద్

గ్రామాల్లో సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందేలా వార్డు సభ్యులు కృషి చేయాలని ఎంపీడీవో సయ్యద్ గపూర్ ఖాద్రి సూచించారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట రైతు వేదికలో ఐదు రోజులుగా 13 గ్రామపంచాయతీల వార్డు సభ్యులకు నిర్వహించిన శిక్షణ తరగతులు శనివారం విజయవంతంగా ముగిశాయి. గ్రామపంచాయతీ పాలన, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. శిక్షణలో గ్రామ అభివృద్ధి ప్రణాళికల తయారీ, పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, పన్నుల వసూలు, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులు వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రజలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని, గ్రామాల్లో సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని సమర్థవంతంగా పరిష్కరించేలా పని చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. శిక్షణ ముగింపు సందర్భంగా వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నర్సింలు, ట్రైనర్లు రవీందర్ రెడ్డి, గౌస్, వినోద్ కుమార్, అర్షద్, పంచాయతీ కార్యదర్శులు భిక్షపతి, విమల, శ్వేత, మనోజ్, శ్రీమాన్ రెడ్డి, సునీత, అనిల్, హంసకేతన్, విద్యాసాగర్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్‌కి సన్మానం



వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన జిందం కళా –చక్రపాణి ని శనివారం తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు చిలముల జయవర్ధన్, కార్యదర్శి సిరిగిరి మురళీమోహన్ సన్మానించారు. రెండవసారి సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ గా గెలిచిన జిందం కళ– చక్రపాణి పట్టణాభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం




వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం అశిరెడ్డిపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాషకు సంబంధించిన బోధన అభ్యసన సామగ్రిని ప్రదర్శించారు .అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ రజిత మాట్లాడుతూ..పిల్లలు ఎక్కువగా అమ్మతోనే మాట్లాడుతారు. అందుకే మొదటగా నేర్చుకునే భాషను మాతృభాష అంటారు. తెలుగు మన మాతృభాష. భాషా ద్వారానే ఒకరికొకరు తమ భావాలను వ్యక్తం చేసుకునే అవకాశం ఉంటుందని,తెలుగును నిర్లక్ష్యం చేయకుండా చదవడం, రాయడం మాట్లాడడం నేర్చుకోవాలని,అప్పుడు ఇతర భాషలు సులువుగా నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంపతి రమేష్, అర్పిత, తిరుమల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి నేత పార్నంది నాగులు జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి : వాస్తవం

రంగారెడ్డి జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు,మహాత్మా గాంధీ జాతీయ అవార్డు గ్రహీత బిజెపి పార్టీ నాయకులు పి. నాగులు జన్మదిన వేడుకలు మియాపూర్ న్యూ కాలనీ లోనీ ఆయన నివాసంలో పుర ప్రముఖులు,అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు వారిని కలిసి శాలువాలతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఎ. లక్ష్మణ్ ,మాణిక్ రావు రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ రాచమల్ల నాగేష్ గౌడ్, కాంగ్రెస్ నేత మోహన్ ముదిరాజ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులుకిరణ్ యాదవ్, బిజేపీ నేతలు మహేష్ యాదవ్, పట్టాభిరామ్, గుండె గణేష్ ముదిరాజ్,అట్లేపల్లి లక్ష్మీ నారాయణచారి టబుల్ ట్రస్ట్ చైర్మెన్ రామ ప్రభు లు ఈ కార్యక్రమంలో భాగంగా పి. నాగులు కు పూలగుచ్చాలు అందించి, శాలువాలతో సన్మానించారు. అలాగే బిజెపి యువజన విభాగం సభ్యులు భారీ పూదీనామాలతో వారిని ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సన్మానించిన యువ నాయకులు మన్యం యాదవ్,శివ,జ్ఞాని,మొ





హంతి,కిట్టు,అఖిల్,సత్తి,నవీన్,జొంటి,భరత్,లకణ్ కుమార్,రాకేష్ కుమార్,చోటా రామ్ బావారి శ్రీ రాముని ప్రతిమను బహుకరించారు. ఈ శుభ సందర్భంను పురస్కరించుకొని పటాన్ చెరు పద్మశాలి సంఘం జనరల్ సెక్రటరీ,టి ఆర్ పి ఎస్ జాయింట్ సెక్రటరీ వై. వెంకట రమణ ని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దివ్యాంగులకు దుస్తుల పంపిణీ అర్హులైన దివ్యాంగులకు దుస్తుల ను అందజేశారు. అన్నదానం పేద ప్రజల ఆకలి తీర్చడానికి అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

# రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్

వాస్తవం : ఉప్పల్

హెచ్ఎంటి నగర్ డివిజన్ శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీ ఎంట్రన్స్ లో పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,కార్పొరేటర్ గా ఉన్న సమయంలో సుమారు నాచారంలో 9 కోట్ల రూపాయల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని పనులు ఒక్కొక్కటిగా ప్రారంభమవుతున్నాయని తెలియజేశారు. ఇదే కాకుండా జిహెచ్ఎంసి చివరి స్టాండింగ్ కమిటీలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అభ్యర్థన మేరకు నాచారం రైతు బజార్ లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు ఎర్రగుంటలోని హిందూ స్మశాన వాటిక ను వైకుంఠధామముగా తీర్చిదిద్దటానికి రెండు కోట్ల 90 లక్షల రూపాయల అనుమతులు పొందడం జరిగిందని తెలియజేశారు. తొందరలోనే ఈ రెండు పనులు కూడా టెండర్ కాగానే పనులు ప్రారంభిస్తామని తెలియజేశారు. ఇదే కాకుండా హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువును 30 కోట్ల రూపాయలతో సుందరీకరించినట్లు తొందర లోనే చెరువును ఖాళీ చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీవాసులు మక్తాల శేఖర్ గౌడ్,సంఘం యాదగిరి విట్టల్ యాదవ్,వెంకట్ రెడ్డి,పాల్గొన్నారు.



# యూరియా యాప్‌లను రద్దు చేయాలి

రైతులందరికీ యూరియాను అందుబాటులో ఉంచాలి

సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి




యూరియా యాప్ రద్దు చేయాలని,యూరియాను రైతులకు అందుబాటు లో ఉంచాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో గజ్వేల్ ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు ఇస్తున్న సబ్సిడీలు తొలగించడానికి యాపులు తీసుకొని రావడం జరిగింది అని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో రైతులు గత నెల రోజులుగా వ్యవసాయ అవసరాల కోసం ఫోన్ లో యూరియాను బుక్ చేసుకుంటే ఇవ్వడం లేదని,అధికారుల చుట్టూ తిరగడం జరుగుతుందని, అనేకమంది రైతులకు యాపుల గురించి తెలవక మానసిక వేదనకు గురవుతున్నారని అన్నారు. రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.తెలిసినవారికి పెద్ద మొత్తంలో ఏరియా పోతుందని, సామాన్య రైతులకు యూరియా దొరకడం లేదని అన్నారు. వ్యవసాయ అధికారులు ఫర్టిలైజర్ షాప్‌లపై పర్యవేక్షణ చేసి రైతులందరికీ యూరియా ఆదే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కంపెనీలకు కోట్ల రూపాయల సబ్సిడీలు, రుణాలు అందజేస్తూ దేశానికి అన్నం పెట్టే రైతులను మాత్రం అప్పులో పాలు చేస్తూ రైతులను ఓటర్లుగా మార్చి ఇచ్చే సబ్సిడీలను తొలగించి, యాప్ల పేరుతో మానసిక వేధింపులకు గురి చేస్తుందని అన్నారు. నూతన వాణిజ్య ఒప్పందం లో భాగంగా అమెరికా పంటలను భారత్ లోకి పన్నులు లేకుండా దిగుమతి చేసే విధంగా ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు.దీంతో రైతులకు ఇచ్చే వ్యవసాయ సబ్సిడీలు,మద్దతు ధరను, మార్కెట్ సౌకర్యాలను ఎత్తి వేస్తుందని అన్నారు. పత్తి, సోయాబీన్, ఇతర వ్యవసాయ పంటలను అమెరికాను దిగుమతి చేసుకునే విధంగా ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. భారతదేశ సార్వభౌమాధికారాన్ని, భారత రైతాంగాన్ని దేశ ప్రజలను అమెరికాకు తాకట్టు పెట్టడం జరిగిందని అన్నారు. భారత ప్రజలకు రైతులకు నష్టం చేసే చర్యలకు వ్యతిరేకంగా ప్రతిఘటించాలని ప్రజలు పోరాటాలకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి, స్వామి, మల్లేశం,నాగరాజు ప్రవీణ్ స్వామి పాల్గొన్నారు

# ప్రజావాణి కార్యక్రమం యథాతథం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



వాస్తవం : జైపూర్

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ నుండి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించాలని, తమ సమస్యలపై దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు.

## జర్నలిస్టు మహేష్‌ను పరామర్శించిన దౌల్తాబాద్ జర్నలిస్టులు



వాస్తవం : దౌల్తాబాద్

మిరుదొడ్డి మండలంలోని లింగుపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు కిచ్చని మహేష్ తండ్రి గంగయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల దౌల్తాబాద్ మండల జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో శనివారం దౌల్తాబాద్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గొల్లపల్లి నగేష్, గౌరవ అధ్యక్షులు సంతోష్,ఉపాధ్యక్షులు కావేటి బాబు, సభ్యులు అజయ్, దప్పు శ్రీనివాస్, బొల్లం రాజేష్ తదితరులు కలిసి జర్నలిస్టు మహేష్‌ను పరామర్శించారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు మహేష్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.ప్రమాదంలో తండ్రిని కోల్పోవడంకుటుంబానికి తీరని లోటు అని పేర్కొంటూ, మహేష్‌కు జర్నలిస్టుల సంఘం తరఫున అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ 6 నెలల శిశువు మృతి

వాస్తవం : రాజేంద్రనగర్



జ్వరం వచ్చిందని శిశువును ఆసుపత్రికి తీసుకువెళ్తే మృత్యువాత పడిన ఘటనరాజేంద్రనగర్ సన్ సిటి పరిధిలో జరిగింది. రాము అనే ఆరు నెలల శిశువు చికిత్సలో భాగంగా మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. తమ కుమారుడికి జ్వరం రావడంతో బండ్లగూడ జాగిర్‌కు చెందిన విష్ణు వర్ధన్ రెడ్డి, అశ్విని దంపతులు స్థానికంగా ఉన్న క్రియాన్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్సలో భాగంగా వైద్యులు ఎక్స్పైరి (గడువు ముగిసిన) మందులు ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇంజక్షన్ ఇచ్చిన కొద్దిసేపటికే బాలుడి ఆరోగ్య పరిస్థితి విషమించిందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు.డాక్టర్ల నిర్లక్ష్యం, కాలం చెందిన ఇంజక్షన్లను ఇవ్వడంతోనే బాలుడు మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులు విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. స్థానికులు కూడా ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆస్పత్రి నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ మేరకు ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# అంత్యక్రియలకు వెళ్తూ అనంతలోకాలకు

కార్ యాక్సిడెంట్లో ఇరువురు దుర్మరణం

వాస్తవం : హుస్నాబాద్

బంధువుల అంత్యక్రియలకు వెళ్తూ మామ అల్లుళ్లు కారు యాక్సిడెంట్ లో అనంత లోకాలకు వెళ్లిన ఘటన హుస్నాబాద్ పట్టణ వాసులను కలచి వేసింది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..అవధూత శ్రీనివాస్ (54) స్వగ్రామం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి. గత 30 సంవత్సరాల నుండి శ్రీనివాస్-పరమేశ్వరి దంపతులు హుస్నాబాద్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి 4 గురు కుమార్తెలు. అందరికీ తలలో నాలుకలా మెదిలే అవధూత శ్రీనివాస్ అనతి కాలంలోనే హుస్నాబాద్ లో మంచి పేరు తెచ్చుకున్నాడు. అయితే హుస్నాబాద్ పట్టణంలోనే చిన్న క్షౌరశాల షాపు పెట్టుకొని జీవనం సాగిస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం తన యొక్క భార్య అయిన పరమేశ్వరి పెద్దమ్మ చనిపోతే అంత్యక్రియలకు వెళ్తున్నారు. హుస్నాబాద్ నుండి బెజ్జంకి మండలం తోటపల్లికి తన మామ రామచంద్రం, తాను ద్విచక్ర వాహనంపై, కుటుంబ సభ్యులు ఆటోలో వెళ్తుండగా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి వద్ద ఉదయం గం.10:30 ప్రాంతంలో వేగంగా వస్తున్న కారు వెనక నుండి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. శ్రీనివాస్ మామ రామచంద్రం అక్కడికక్కడే చనిపోవడంతో,కొన ఊపిరితో ఉన్న శ్రీనివాసును కరీంనగర్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చనిపోయినట్లు తెలిపారు.కాగా పోస్టుమార్టం నిమిత్తం రెండు మృతదేహాలను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కానీ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండే యజమాని శ్రీనివాస్ మరణం ఆ కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చింది.నలుగురు కుమార్తెలలో మొదటి కూతురు వివాహం ఇంతకుముందే జరగగా, రెండవ కూతురు యొక్క వివాహం వచ్చే నెలలో జరగనుంది. ఇంతలోనే మరణ వార్త కుటుంబానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.



# టీ20 ప్రపంచకప్ టోర్నీ..సఫారీలతో సై

## నేడు భారత్‌తో సూపర్-8 పోరు

**అహ్మదాబాద్:** ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్‌లో భారత్ మరో కీలక పోరుకు సిద్ధమైంది. ఆదివారం మొతెరా స్టేడియం వేదికగా టీమ్‌ఇండియా, దక్షిణాఫ్రికా మధ్య సూపర్-8 మ్యాచ్ జరుగనుంది. గ్రూపు దశలో ఓటమి ఎరుగని ఇరు జట్లు అమీతుమీ తేల్చుకునేందుకు సై అంటున్నాయి. మెగాటోర్నీలో టైటిల్ ఫేవరేట్లలో ముందంజలో ఉన్న భారత్, దక్షిణాఫ్రికా సమవుజ్జీలుగా బరిలోకి దిగుతున్నాయి. గత ఎడిషన్‌లో ఫైనల్లో తమకు ఎదురైన ఓటమికి దీటైన ప్రతీకారం కోసం సఫారీలు కసిమీదుంటే పొట్టి ఫార్మాట్‌లో టీమ్‌ఇండియా ఎదురన్నదే లేకుండా దూసుకెళుతున్నది. దీనికి తోడు కొట్టిన పిండలాంటి సొంత ఇలాఖాలో జరుగుతున్న మెగా టోర్నీలో కచ్చితంగా కప్ కొట్టాలన్న పట్టుదలతో ఉన్న సూర్యకుమార్‌యాదవ్ నేతృత్వంలోని భారత్ అందుకు తగ్గట్లు పావులు కదుపుతున్నది. అమెరికాతో తొలి మ్యాచ్ నుంచి మొదలుపెడితే నమీబియా, పాకిస్థాన్, నెదర్లాండ్స్‌తో ప్రతీ మ్యాచ్‌లో మనోళ్లు సమష్టి ప్రదర్శన కనబరిచారు. టాపార్డర్ నిలకడలేమి ప్రదర్శిస్తున్నా మిడిలార్డర్, లోయార్డర్ బ్యాటింగ్‌తో పోరాడే స్కోర్లు సాధ్యమవుతున్నాయి. బుమ్రా, అర్ష్‌దీప్‌సింగ్, హార్దిక్ పేస్ దళాన్ని ముందుకు నడిపిస్తుంటే..వరుణ్ చక్రవర్తి, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్ పరిస్థితులకు తగ్గట్లు ప్రత్యర్థులకు చెక్ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు సమతూకంగా కనిపిస్తున్న దక్షిణాఫ్రికాను కూడా తక్కువ అంచనా వేసేందుకు భారత్ ప్రయత్నించకపోవచ్చు. గ్రూపు దశలో సఫారీలు అహ్మదాబాద్‌లోనే మూడు మ్యాచ్‌లు ఆడటం వారికి కలిసొచ్చే అంశం కానుంది. బ్యాటింగ్‌లో కెప్టెన్ మార్క్‌రమ్, డికాక్, రికల్టన్, బ్రెవిస్, మిల్లర్‌లో ఏ ఒక్కరు కుదురుకున్నా.. టీమ్‌ఇండియా బౌలర్లకు అగ్నిపరీక్షే అవుతుంది. బౌలింగ్‌లో రబాడ, ఎంగ్డీ, మహారాజ్, బాశ్, యాన్సెన్ చెలరేగితే మన బ్యాటర్లకు ఇబ్బందులు తప్పకపోవచ్చు. పొట్టి ఫార్మాట్‌లో వరుసగా 12 విజయాలతో జోరుమీదున్న భారత్‌ను అడ్డుకోవాలంటే సఫారీలు శక్తికి మించి పోరాడాల్సిన పరిస్థితి. మొత్తంగా సూపర్-8లో మూడింటికి మూడు మ్యాచ్‌లు గెలిచి సెమీస్ బెర్తు ఖరారు చేసుకోవాలని ఇరు జట్లు కృత నిశ్చయంతో ఉన్నాయి. ఈనేపథ్యంలో ఇరు జట్ల మధ్య సండే బ్లాక్‌బస్టర్ అభిమానులను అలరించడం ఖాయంగా కనిపిస్తున్నది. మెగాటోర్నీలో టీమ్‌ఇండియా టాపార్డర్ బ్యాటింగ్ మేనేజ్‌మెంట్‌ను ఆందోళనకు గురిచేస్తున్నది. ప్రపంచకప్‌నకు ముందు సూపర్ ఫామ్‌తో విజృంభించిన అభిషేక్‌శర్మ హ్యాట్రిక్ డక్ ఔట్లతో ఘోరంగా నిరాశపరిచాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే పరుగుల ఖాతా తెరువకుండానే ప్రత్యర్థికి వికెట్ సమర్పించుకుంటున్నాడు. సఫారీలతో సూపర్-8 పోరులోనైనా ఖాతా తెరుస్తాడా అన్నది ఆసక్తికరంగా మారింది. భారీ అంచనాలు పెట్టుకున్న హైదరాబాదీ తిలక్‌వర్మ స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేకపోతున్నాడు. ఇప్పటి వరకు 120 స్ట్రైక్‌రేట్‌కు పరిమితమైన తిలక్ దూకుడుగా ఆడలేకపోతున్నాడు. కీలకమైన మూడో నంబర్‌లో వచ్చే తిలక్ భారీ షాట్లు ఆడటంలో విఫలమవుతున్నాడు. మరోవైపు ఇషాన్ కిషన్ 202 స్ట్రైక్‌రేట్‌తో ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నాడు. మిడిలార్డర్‌లో శివమ్ దూబే టచ్‌లోకి రాగా, హార్దిక్ పాండ్యా, రింకూసింగ్ బ్యాట్లు ఝులిపించాల్సి ఉంది. సుందర్ స్థానంలో అక్షర్‌పటేల్ రావడం ఖాయంగా కనిపిస్తుండగా, పిచ్‌ను దృష్టిలో పెట్టుకుని అర్ష్‌దీప్‌సింగ్ స్థానంలో కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకునే చాన్స్ ఉంది. అంతకుమించి మార్పులేమి ఉండకపోవచ్చు.




# టారిఫ్‌లపై మారని ట్రంప్

**సుప్రీం కోర్టుపై కయ్యానికి కాలు దువ్వుతున్న వైనం**

**తొలుత 10..ఆపై కొన్ని గంటలకే 15 శాతానికి పెంపు ప్రకటన**

**తక్షణం అమలులోకి అన్న అగ్ర నేత**

**సుప్రీం కొట్టివేత తీర్పును క్షుణ్ణంగా పరిశీలించామని వెల్లడి**

**న్యూఢిల్లీ:** సుప్రీం కోర్టుతో బస్తీమే సవాల్ అన్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కాలు దువ్వుతున్నారు. దిగుమతి సుంకాలు చట్ట విరుద్ధమంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా ట్రంప్ వైఖరి మారలేదు. 'మీరిచ్చిన తీర్పు నన్నేమీ చేయలేదు' అన్న తీరులో సుప్రీం కోర్టు జడ్జిమెంట్ వచ్చిన కొన్ని గంటల్లోనే పలు దేశాలపై 10 శాతం ప్రపంచ సుంకం విధిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించిన ఆయన తాజాగా దాన్ని 15 శాతానికి పెంచుతున్నట్టు తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పును పూర్తిగా పరిశీలించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు ఆయన చెప్పారు. ఇవి తక్షణమే అమలులోకి వస్తాయని ఆయన ప్రకటించారు. ఆయా దేశాలపై 10 శాతం విధించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ఓవల్ ఆఫీసులో ఇప్పుడే సంతకం చేశానని, ఇవి తక్షణమే అమలులోకి వస్తాయని ట్రూత్ సోషల్ పోస్ట్‌లో శుక్రవారం తెలిపారు. వాణిజ్య చట్టం, 1974 లోని సెక్షన్ 122 కింద 10 శాతం ప్రపంచ సుంకాన్ని విధించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. అయితే ఏమనుకున్నారో ఏమో 10 శాతం కాదు 15 శాతం పన్నులు విధిస్తున్న ట్టు ఆ తర్వాత కొన్ని గంటలకే ప్రకటించారు. ట్రూత్ సోషల్‌లో చేసిన పోస్ట్‌లో దశాబ్దాలుగా అమెరికాను దోచుకున్నాయని తాను ఆరోపించిన దేశాలకు అధిక రేటు వర్తిస్తుందని ఆయన చెప్పారు. సుంకాలపై ఇటీవలి సుప్రీం కోర్టు నిర్ణయానికి ప్రతిస్పందనగా ఈ చర్యను రూపొందించినట్టు ఆయన తెలిపారు. రాబోయే నెలల్లో సుంకాలపై మరిన్ని చర్యలు తీసుకోనున్నట్టు ఆయన సూచించారు. ట్రంప్ విధించిన అత్యవసర సుంకాలను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తాజాగా ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ భారత్‌కు ఎటువంటి మార్పులు ఉండబోవని ట్రంప్ శుక్రవారం ప్రకటించారు. భారత్-అమెరికా ఇటీవల తాత్కాలిక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం గతంలో విధించిన 50 శాతం ప్రతీకార సుంకాలను తొలగించి దాని స్థానంలో 18 శాతం సుంకాలను భారత్‌పై విధించింది. అయితే, ట్రంప్ ప్రభుత్వం విధించిన ప్రతీకార సుంకాలను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేయడంతో భారతీయ వస్తువులపై విధించిన సుంకాలు రద్దయిపోయినట్లుగా భారత్ భావించింది. కాని ట్రంప్ తాజాగా భారత్‌తో సహా అన్ని దేశాలపై కొత్తగా 10 శాతం ప్రపంచ సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. సెక్షన్ 232(జాతీయ భద్రత), సెక్షన్ 301(అన్‌ఫేర్ ట్రేడ్) కింద ఈ సుంకాన్ని విధిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. ఇది వెంటనే అమల్లోకి వస్తుందని చెప్పారు.

**భారత్ చెల్లిస్తుంది.. మేం చెల్లించం**

అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందానికి సంబంధించి ఓ వార్తాసంస్థ అడిగిన ప్రశ్నకు ట్రంప్ బదులిస్తూ అందులో ఎటువంటి మార్పులు ఉండబోవని స్పష్టం చేశారు. వాళ్లు(భారత్) సుంకాలు చెల్లిస్తారు. మేము సుంకాలు చెల్లించం అని ట్రంప్ వివరించారు. ఇప్పటికే విధించిన తమ సాధారణ సుంకాలపైన అదనంగా 10 శాతం ప్రపంచ సుంకాన్ని విధిస్తూ జారీ చేసిన ఉత్తర్వుపై సంతకం చేయనున్నానని ట్రంప్ వెల్లడించారు. మరొక ఉత్తర్వును అమలు చేసే వరకు కొత్తగా విధించిన 10 శాతం సుంకం అమల్లో ఉంటుందని వైట్ హౌస్ అధికారి ఒకరు ధ్రువీకరించారు. అయితే భారత్‌పై మొత్తం ఎంత శాతం సుంకాలు విధిస్తారో ఇంకా స్పష్టత రాలేదు.




**పరిణామాలను అధ్యయనం చేస్తున్నాం: భారత్**

డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం విధించిన సుంకాలను చట్టవిరుద్ధమని కొట్టివేస్తూ అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై భారత ప్రభుత్వం ప్రాథమికంగా స్పందించింది. వాటి పర్యవసానాల కోసం పరిణామాలను అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ శనివారం తెలిపింది.

# 6 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ పూర్తి

**గుజరాత్‌లో 68 లక్షల ఓటర్ల తొలగింపు**



**న్యూఢిల్లీ:** ఆరు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తయింది. ఆ వివరాలను ఎన్నికల కమిషన్ శనివారంనాడు విడుదల చేసింది. రివిజన్ ప్రక్రియలో భాగంగా ఆయా రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో అనర్హత కలిగిన ఓటర్లను జాబితా నుంచి తొలగించింది. తాజాగా విడుదల చేసిన జాబితాలో అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల కంటే గుజరాత్‌లో అత్యధికంగా ఓటర్ల తొలగింపు చోటుచేసుకుంది. రికార్డు స్థాయిలో 68 లక్షల 12 వేల 711 మందిని జాబితా నుంచి తొలగించింది. ఎస్ఐఆర్ ప్రక్రియకు ముందు 5,08,43,436 మంది ఓటర్లు ఉండగా అది ప్రస్తుతం 4,40,30,725కు తగ్గింది. మధ్యప్రదేశ్‌లో 34,25,078 మందిని ఓటర్ల జాబితా నుంచి తొలగించింది. దీంతో ఓటర్ల సంఖ్య 5,74,06,143 నుంచి 5,39,81, 065కు తగ్గింది. ఇతర రాష్ట్రాల్లోనూ గణనీయంగా ఓటర్ల జాబితాలో సవరణలు చేటుచేసుకున్నాయి. రాజస్థాన్‌లో ఓటర్ల సంఖ్య 5,46, 56,215 నుంచి 5,15, 19,929 మందికి తగ్గింది. ఛత్తీస్‌గఢ్‌లో 2,12,30,737 నుంచి 1,87, 30, 914కు, కేరళలో 2,78,50,855 నుంచి 2,69,53,644కు తగ్గింది. గోవాలో ఓటర్ల సంఖ్య 11,85,034 నుంచి 10,57,566కు తగ్గింది. కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ ఐలాండ్స్‌లో 52,364 మందిని జాబితా నుంచి తొలగించారు. దీంతో ఓటర్ల సంఖ్య 3,10,404 నుంచి 2,58, 040కి తగ్గింది. పుదుచ్చేరిలో ఓటర్ల సంఖ్య 10,21,578 నుంచి 9,44,211 మందికి, లక్షద్వీప్‌లో 57,813 నుంచి 57,607కు తగ్గింది. ఓటర్ల మరణం, శాశ్వతంగా నివాసస్థలాల మార్పు, పలుచోట్ల రిజిస్టర్ చేయించుకోవడం, ఇతర అనర్హత కారణాల వల్ల ఓటర్ల తొలగింపు జరిగిందని, కొత్త ఓటర్లకు జాబితాలో చోటు కల్పించామని ఈసీ తెలిపింది. ఎన్నికల జాబితా అప్‌డేట్ అనేది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగిన పౌరులు అప్లయ్ చేసుకోవడం, ఎంట్రీల కరెక్షన్ వంటివి చేసుకోవచ్చని పేర్కొంది.


సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠాకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

విలేకర్లు కావలెను




వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం డెయిలీ.ఇన్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా


**టియుఎఫ్ఐడిసి నిధులతో**

# వ్యాపార కూడలికి భూమి పూజ

**రామగుండం మేయర్ మహంకాళి స్వామి**

**వాస్తవం : గోదావరిఖని ఆర్సీ**

టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో వ్యాపార కూడలి లో రామగుండం లక్ష్మీ నగర్ , కళ్యాణ్ నగర్ లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో అంతర్భాగంగా సుమారు రూ 20.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఫుట్ పాత్ పనులను రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి శనివారం కళ్యాణ్ నగర్ కూడలిలో భూమి పూజ చేసి ప్రారంభిశీచారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వి. రామన్ ,కార్పొరేటర్లు గట్ల రమేష్ , చిదురాల నాగరాజు, ముస్తాఫా,ధూళికట్ట సతీష్ , నాయకులు కజాశీపురం రాజేందర్, గడ్డం శ్రీనివాస్ పాల్గొన్నారు.



## హీలింగ్ క్యాపిటల్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

నుంచే తెలంగాణలో అభివృద్ధి చేసేలా దార్శనికతతో కూడి న అడుగులు వేస్తున్నామన్నారు. అందులో భాగంగానే... ఏఐ సిటీ, యంగ్ ఇండియన్ స్కిల్స్ వర్సిటీ, జీనోమ్ వ్యాలీ విస్తరణ, డేటా మౌలిక సదుపాయాల అభివృద్ధి, రాష్ట్రంలోని ప్రతి పౌరుడి హెల్త్ ప్రొఫైలింగ్, మెడికల్ టూరిజం పాలసీ, తెలంగాణ లైఫ్ సైన్సెస్ స్కూల్‌కు శ్రీకారం చుట్టా మన్నారు. సైన్స్, డేటా, హ్యూమానిటీ కలిసి పనిచేసినప్పుడే సమాజానికి నిజమైన మేలు జరుగుతుందన్నారు. అందుకోసం... పరిశోధకులు, వైద్యులు, సాంకేతిక నిపుణులు ఒకే వేదికపైకి రావాల్సిన అవసరముందన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తమ ప్రభు త్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని పరిశోధకులను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో ్రానఖూజు బోర్డు ఛైర్మన్ స్టీఫెన్ బాఫోర్డ్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ సర్వేష్ సింగ్, ఐటీ అడ్వైజర్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.